

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

**సిద్దిపేట అర్బన్, జూలై 22, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం సిద్దిపేట జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టరేట్‌కు విచ్చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి ఆనంద్, రియాజ్, అలకుంట మహేందర్, పయ్యావుల ఎల్లం యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండు రవితేజ తదితరులు ఉన్నారు.

## నేడు మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

**-హాజరుకానున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా**

చౌటకూరు, జూలై 22, ప్రభాతవార్త:

మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 23న మహిళా శక్తి విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. విజయోత్సవ సంబరాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా హాజరుతున్నట్లు పేర్కొన్నారు. అందోల్ నియోజకవర్గంలోని పుల్‌కల్, చౌటకూరు, అందోలు, రాయికోడ్, మునిపల్లి, రేగోడ్, వట్‌పల్లి, అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల్లోని 1200 మంది డ్వాక్రా మహిళ సంఘాల మహిళలతో సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే విజయత్సవ కార్యక్రమానికి తగు ఏర్పాటు పూర్తి చేశామన్నారు. విజయోత్సవ సభలో వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ రుణాలు, ప్రమాద భీమా చెక్కులను మంత్రి దామోదర్ రాజనర్సింహా అందచేయనున్నారన్నారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని డిపిఎం రమేష్, ఏపిఎం శివకృష్ణలు సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

*** రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించడమే ప్రభుత్వ లక్ష్యం * పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం * మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికే అందేలా చర్యలు తీసుకుటుందని కార్మిక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం సిద్దిపేట నియోజకవర్గంలోని అర్బన్ మండలం, గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండలానికి చెందిన లబ్దిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల నూతన రేషన్ కార్డులను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యంతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను పొందేందుకు అర్హత ఉంటుందని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రూ.9 వేల కోట్లు సన్న బియ్యం పంపిణీకి రాష్ట్ర వ్యాప్తంగా ఖర్చు చేస్తుందని తెలిపారు. నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యేలా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజా పాలన ద్వారా నెరవేరుస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో





నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందిస్తున్న మంత్రి వివేక్‌వెంకటస్వామి

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ రేషన్‌కార్డుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో నూకలు ఎక్కువగా వస్తున్నాయని నాణ్యమైన బియ్యం అందేలాచూడాలన్నారు. దీంతో మంత్రి వివేక్ స్పందిస్తూ రాష్ట్రంలో ఎక్కడా సన్నబియ్యం సరిగా రావడంలేదని ఫిర్యాదులు రాలేదని ఒక్క సిద్దిపేట నుంచే ఫిర్యాదు వచ్చిందని కలెక్టర్ చొరవ చూపాలని ఆదేశించారు. మంచి కార్యక్రమాన్ని రాజకీయం చేయొద్దని సూచించారు. యూరియా కొరత ఎక్కడ లేదని సరిపడా యూరియా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, అడిషనల్ కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హామీద్, డిఎస్ఓ తనూజ తదితరులు పాల్గొన్నారు.

**ప్రొటోకాల్ పాటించడం లేదని పోటా పోటీగా నినాదాలు...**

సిద్దిపేట, గజ్వేల్ నియోజక వర్గాలకు చెందిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ చేతులమీదుగా కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఫొటో లేదని ప్రొటోకాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. దీనికితోడు అక్కడే ఉన్న కాంగ్రెస్ శ్రేణులు బిఆర్ఎస్, హరీష్‌రావు వ్యతిరేకంగా ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కలగజేసుకొని ఇరు పార్టీల నాయకులు బయటకు తీసుకెళ్లారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఫొటో ఫ్లెక్సీలో ఏర్పాటు చేయకపోవడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ హైమావతి మరోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పడంతో ఇరు పార్టీల శ్రేణులు శాంతించారు.



ఒప్పంద పత్రాలను చూపుతున్న ఐఐహెచ్ఆర్, ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు డైరెక్టర్లు

### ఉద్యాన రంగాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా
## శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మరో ముందడుగు

**ములుగు, జూలై 22 (ప్రభాతవార్త):** దేశంలో ఉద్యాన రంగాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మరో ముందడుగు వేసింది. మంగళవారం ములుగులోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసెర్చ్‌తో శాస్త్రీయ, విద్యాపరమైన సహకారం కోసం ఉమ్మడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఎంఎస్‌సి, పిహెచ్‌డి విద్యార్థులకు ఉన్నత శిక్షణ, పరిశోధన, విద్యా మార్పిడి అవకాశాలు ఏర్పడనున్నాయి. ఐఐహెచ్ఆర్, ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు ఇరు సంస్థల పరిజ్ఞానం, వనరుల వినియోగంతో పరిశోధన, ప్రచురణ, మేధో సంపత్తి హక్కుల సంరక్షణలో భాగస్వామ్యం ఏర్పడనుంది. దేశ ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేసే ఈ భాగస్వామ్యం విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందించనుంది. ఈ కార్యక్రమంలో బెంగళూరు ఐఐహెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ టికె.బెహ్రా, ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్, డీన్ పిజి స్టడీస్ డాక్టర్ టి.సురేష్‌కుమార్, పూల పెంపకం విభాగాధిపతి డాక్టర్ పి.నవీన్‌కుమార్, పిజి స్టడీస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి.శ్రీధర్, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్ పాటిల్ పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌కు వినతి**



జిల్లా ఇన్‌చార్జి మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, జూలై 22, ప్రభాతవార్త :** జిల్లాలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన కార్మికశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను గుర్తించి వారిని తొలిగించకుండా వివిధ శాఖలోకి బదిలాయించాలని అందరికీ కంటిన్యూయేషన్ ఆర్డర్ ఇచ్చి ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జెఎసి ఉపాధ్యక్షులు పొన్నమల్ల యాదగిరి, రాష్ట్ర జెఎసి చైర్మన్ పుల్లగుల్ల రాజిరెడ్డి, సిద్దిపేట డివిజన్ అధ్యక్షులు పోతుల నర్సింలు, సభ్యులు ఉపేంద్ర, సతీష్, రవి, అజీమ్, నరేష్, బిక్షపతి, కపిల్, రవి, కేశవరాజ్, సంతోష్, సాయిబాబా, నవీన్, బాలరాజు, శ్రీనివాస్, రాజమల్లు, రాజేష్ పాల్గొన్నారు.

## హరీష్‌రావు ఆరోపణల్లో నిజంలేదు

**డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్**



మాట్లాడుతున్న డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజు

**చిన్నకోడూరు, జూలై 22, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి నిధులు ఇవ్వడం లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు చేస్తున్న ఆరోపణలలో ఏ మాత్రం నిజంలేదని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన చిన్నకోడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కోట్లాది రూపాయాల నిధులు మంజూరుచేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. హరీష్‌రావు అధికారం కోల్పోయినప్పటీనుంచి నోరు విప్పితే అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో హరీష్‌రావు 10 ఏళ్లు మంత్రిగా ఉండి నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమిలేదన్నారు. హరీష్‌రావు రాజకీయ ప్రయోజనాలను మానుకొని అభివృద్ధిపై ధ్యాస్యపెట్టాలన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో నాయకులు బత్తిని గణేష్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, మాంకాళి మల్లేశం, పిల్లి బాబు, మందపల్లి సంపత్, కోడెల నాగరాజు, ఒగ్గు కిషన్ పాల్గొన్నారు.

## నేడు బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం

**నర్సాపూర్ జూలై 22, ప్రభాతవార్త:**

నేడు(బుధవారం) బిజెపి నర్సాపూర్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల కార్యక్రమం స్థానికసంస్థల ఎన్నికల ఇంచార్జ్ బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్, ప్రధాన కార్యదర్శి యాదగిరి లో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల కార్యక్రమం ఎన్నికల ఇన్చార్జి పాపగారి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా, మండల నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, భూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నీలి నగేష్ యాదగిరి కోరారు



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## జిల్లాలో ఎరువుల కొరత లేదు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**శివ్వంపేట, జూలై 22 (ప్రభాతవార్త) :** జిల్లాలో ఎరువుల కొరత ఎక్కడా లేదని రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ అన్నారు. మంగళవారం శివ్వంపేట పిఎసిఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల అందించాలని జిల్లాలో పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎరువులు పైన అధిక ధరలు తీసుకోవద్దని సూచించారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించి పలు సూచనలు అధికారులకు చేశారు. ఎరువులపై అధిక ధరలు తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, సీఈవో మధు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**పట్టుపరిశ్రమశాఖ జిల్లా అధికారి రేణుశర్మ**

**చిన్నకోడూరు, జూలై 22, ప్రభాతవార్త :** పట్టు పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని పట్టుపరిశ్రమశాఖ జిల్లా అధికారి రేణుశర్మ అన్నారు. మంగళవారం చంద్లాపూర్, గోలాపూర్, జక్కాపూర్ గ్రామాల్లో పట్టు రైతుల తోటలను సెంట్రల్ స్కిల్ బోర్డు శాస్త్రవేత్తలు వినోద్‌కుమార్, రాఘవేంద్ర, పట్టు పరిశ్రమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలను ఎంపిక చేసి పట్టు రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పట్టురైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. పట్టుసాగులోకి కొత్త రైతులను ప్రోత్సహించాలన్నారు. పట్టు తోటల సాగు, షెడ్లల్లో పట్టు పురుగుల పెంపకం విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పట్టు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోల ఐలయ్య, పిల్లి శ్రీనివాస్, నర్సింలు, ఎల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.



పట్టు పంటను పరిశీలిస్తున్న దృశ్యం



సిర్గాపూర్‌లో ప్రారంభోత్సవానికి ముస్తాబైన పిహెచ్‌సి భవనం

## నేడు మంత్రి దామోదర్ రాజనర్సింహా రాక

**-సిర్గాపూర్‌లో పిహెచ్‌సి ప్రారంభోత్సవం**
**-రేషన్‌కార్డులు, వడ్డీలేని రుణాల పంపిణీ**

**సిర్గాపూర్, జూలై 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఈ నెల 23న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా వస్తున్నారని కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, కృష్ణ, శ్రీనివాస్‌పాటిల్ తెలిపారు. సిర్గాపూర్‌లో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలతో కలసి ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని లింక్ రోడ్డులను కలిపే రింగు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, ఉదయం 11గంటలకు సిర్గాపూర్‌లో పిహెచ్‌సి భవనాన్ని ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 12.30గంటలకు నారాయణ ఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘం ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణి, నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాద ముబారక్ పథకంలో చెక్కుల పంపిణి, అనారోగ్యానికి గురైన వారు మెరుగైన చికిత్స అందుకునేందుకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి, నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాల్లో మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే, అధికారులు పాల్గొంటారన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోండి

**ఎఐవో దత్తురాజ్**

**చౌటకూరు, జూలై 22, ప్రభాతవార్త:** వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఈఓ దత్తురాజ్ సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ స్మాన్ నిధి డబ్బులు అందుకుంటారన్నారు. రైతులు పండించిన పత్తి పంటను విక్రయించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందుకు ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఏఈఓల వద్దకు ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకు లింక్ ఉన్న మొబైల్ నంబరు, పట్టాపాసుపుస్తకాలతో హాజరైతే సరిపోతుందని, రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. చౌటకూరు క్లస్టర్ పరిధిలోని చక్రియాల, గంగోజిపేట, తాడ్దాన్‌పల్లి, సరాఫ్‌పల్లి, సుల్తాన్‌పూర్, పోసానిపల్లి, శేరిరాంరెడ్డి గూడెం గ్రామాల్లో 5192 మంది రైతులు ఉన్నారని, ఇప్పటి వరకు2500 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మితగా రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ దత్తురాజు సూచించారు.



దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## దాశరథి కృష్ణమాచార్యకు ఘన నివాళి

**కొమురవెల్లి, జూలై 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం జంగా శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి కవి, గాయకులు పిన్నింటి రత్నం మాట్లాడుతూ దాశరథి రాసిన సాహిత్యం ద్వారా పీడత ప్రజల భావాలకు తెలంగాణ ప్రజల గొంతుకై నిలి చిన దిక్కార స్వరం మహాకవి దాశరథి అని నేటి కవులకు, కళాకారులకు ఒక దిక్సూచి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి మాజీ చైర్మన్ నర్సింహులు, యాదగిరి, రాజమౌళి, ఎండి.సయ్యద్, దశరథం, రాజయ్య, రజిత, సిద్దిలింగం, విజయ కుమారి, సంధ్యరాణి, శివుడు ఎల్లయ్య, వెంకటయ్య, జైపాల్‌రెడ్డి, సుజాత, నర్సింలు, వెంకటేష్, బాలరాజు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య

**శివ్వంపేట, జూలై 22(ప్రభాతవార్త):** గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన శివ్వంపేట మండలంలోని మగ్దుంపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన విరాల ప్రకారం మండలంలోని మగ్దుంపూర్ గ్రామశివారులో నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారికి 100 మీటర్ల సమీపంలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృత దేహం లభ్యమైందన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు తలపై బండరాయితో కొట్టి బట్టలు లేకుండా పడవేసిపోయారన్నారు. ఘటన స్థలంలో కొద్ది దూరంలో రెండు వెండి చైన్లు, సిల్వర్‌కలర్ వాచ్, ఉన్నాయని, మృతుడు చూడడానికి ముస్లింలా కనపడుతుందన్నారు. ఎవరైనా మృతి చెందిన వ్యక్తిని గుర్తుపడితే తూప్రాన్ సిఐ నెంబర్, శివ్వంపేట ఎస్సై నంబర్లకు ఫోన్ కాల్ చేయాలని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు. ఘటన స్థలానికి తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, క్లూస్ టీం, డాక్ స్క్వాడ్, పోలీస్ సిబ్బందితో ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేశారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి



మృతి చెందిన ఆవు

**సిర్గాపూర్, జూలై 22, ప్రభాతవార్త:** కరెంట్ షాక్‌తో ఆవు మృత్యువాత పడిన సంఘటన మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. బాధిత రైతు చాకలి సాయిలు కథనం ప్రకారం... రోజులాగే ఆవును మేత మేపడానికి పొలం గట్టుపైకి వదలగా ఆవు మేత మేస్తోంది. ఆవు మేత మేస్తున్న ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడంతో కరెంట్ షాక్‌తో ఆవు అక్కడికక్కడే మృతి చెందిందన్నాడు. మృతి చెందిన ఆవు విలువ రూ. 80 వేల ఉంటుందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు చాకలి సాయిలు వినతి చేశారు.

## దర్గపల్లిలో చోరీ

**నంగునూర్, జూలై 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దర్గపల్లి గ్రామానికి చెందిన చాడ శ్రీనివాస్‌రెడ్డి ఈనెల 20న భార్యతో కలిసి హైదారాబాద్‌లోని కూతురు ఇంటికి బోనాల పండగకు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 8 తులాల బంగారం, 12 తులాల వెండి పట్టగొలుసులు దొంగిలించారు. చాడ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు రాజోపాల్‌పేట ఎస్ఐ వివేక్ చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## ఊబచెరువు శిఖంలో అక్రమ కట్టడాలు కూల్చివేత

**సదాశివపేట, జూలై 22(ప్రభాతవార్త):** పట్టణంలోని ఉబ చెరువు శిఖం భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయాలని కుట్రలో భాగంగా శిఖం భూమిలో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు చేపట్టడంతో, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించారు.

# సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం

**సిపిఎం జిల్లా కార్యవర్గదర్శి సభ్యుడు మాణిక్యం**

**కొండాపూర్, జూలై 22(ప్రభాతవార్త):**

సమస్యలపై ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గదర్శి సభ్యులు మాణిక్యం అన్నారు. కొండాపూర్ మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో సన్న సిన్న కారు రైతులు గత కొద్ది ఏల నుండి భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఆ భూములను గత ప్రభుత్వం అలాగే భూములను తీసుకొని రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేసిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా భూములను రైతులనుండి భూములను తీసుకొని బడా పెట్టుబడిదారులకు అప్పచెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు అట్లాంటి ప్రయత్నాలు వెంటనే ప్రభుత్వాలు విరమించుకోవాలి ఒకవేళ భూములే తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అలాగే ఈ మండలంలో అలియాబాద్, తోగార్పల్లి, మాందాపూర్, మునిదేవునిపల్లి గ్రామాలలో భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు అన్నారు. అలాగే గంగారం గ్రామంలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసి పొజిషన్ సూయించిన ప్రతి ఒక్కరు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు 26000 రూపాయల జీతం ఇవ్వాలని, అలాగే డ్రెస్సు, యూనిఫామ్, బ్లౌజులు, సబ్బులు, సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కారక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రవీణ్, ఆసిఫ్ అలీ, సభ్యులు గంగమ్మ వెంకన్న, సంజీవులు, కిషన్ రత్నయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాణిక్యం



మాట్లాడుతున్న సిఐ కోంద్ర శ్రీనివాస్

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి : సిఐ

**హుస్నాబాద్ రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** విద్యార్థులు సామాజిక మ్యాధ్యమాలకు దూరంగా ఉండడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లెలగడ్డలోగల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షీటీమ్ అధికారులతోకలసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తుకు అలవాటు పడి జీవితాలుపాడు చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాలకు, సామాజిక మాద్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు,బాలికలు అభద్రతాభావానికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. తనతో కాదు అనుకున్నపుడు 100 నంబర్‌కు సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యామలత షీటీమ్ బృందం సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేయాలని చూస్తే ఊరుకోం

### బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్


మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్ టౌన్, జూలై 22, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను మోసం చేయాలని చేస్తే ఊరుకోమని బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా అసెంబ్లీలో బిల్లుచేశాం కేంద్రప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చి అమలుచేసే బాధ్యత వారిదేనని తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ బిసిలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే రాష్ట్రంలో 57 శాతం ఉన్న బిసిలకు మంత్రి వర్గంలో ముగ్గురికే అవకాశం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను మూడురోజుల్లో అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీకి 11 ఏళ్లుగా బిసిలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. బిసిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేయాలని చూస్తూ చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్రీనివాస్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మోజేస్

**హుస్నాబాద్ టౌన్, జూలై 22, ప్రభాతవార్త :** ఈనెల 24వ తేదీన హన్మకొండలో నిర్వహించే క్రైస్తవ హక్కుల రక్షణ సమితి మొదటి వార్షికోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు హుస్నాబాద్ నుండి పాస్టర్‌లు, క్రైస్తవులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎదునూరి మోజేస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోజు, రోజుకి క్రైస్తవులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. క్రైస్తవుల హక్కులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, కార్యదర్శి ఇస్సాకు, ఉప కార్యదర్శి అజయ్, కోశాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేయాలి


కరపత్రాలను విడుదల చేస్తున్న జేఏసి నాయకులు

**చేర్యాల, జూలై 22, ప్రభాతవార్త :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ ఈనెల 25న నిర్వహించబోయే బంద్‌ను విజయంతం చేయాలని జేఏసి చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ కోరారు. మంగళవారం పట్టణంలో బంద్‌కు సంబంధించిన కరపత్రాలను జేఏసి నాయకులు విడుదల చేశారు. బంద్‌కు నాలుగు మండలాల అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, సనవాల ప్రసాద్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహాచారి, పొన్నబోయిన మమత,పోలోజు వెంకటాద్రి, ఎక్కలదేవి సుధాకర్, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్, నర్సి రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

## తాగునీరు రాక ప్రజల ఇబ్బందులు

**కొండపాక, జూలై 22, ప్రభాతవార్త :** తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాగునీటి కోసం నల్లాలవద్ద గంటల తరబడి నిలబడినా బిందెడు నీళ్లు రాలేదన్నారు. నాలుగు రోజుల నుండి గ్రామానికి మంచినీరు రావడంలేదని ఖాళీ బిందెలతో నల్లాల వద్దే నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు బస్సు ఫ్రీ అని అశచూపుతూ అన్ని విధాలుగా మోసం చేస్తుందన్నారు. ప్రజలకు, మహిళలకు ఇచ్చిన హామిలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పని చేసుకొని బ్రతికేవారమని మాకు ఫ్రీ బస్సు సౌకర్యం వద్దు ఎమి వద్దు ఇచ్చిన హామిలను సక్రమంగా అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మాకు ఎలాంటి లాభం లేదని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మా గ్రామానికి తాగునీటిని ప్రతి రోజు అందించాలని వారు కోరారు. గతంలో మాదిరిగా వ్యవసాయ బావుల వద్ద నుంచి తెచ్చుకోవడం కష్టంగా ఉందన్నారు.


మంగోల్‌లో తాగునీటి కోసం నల్లాల వద్ద నిలబడిన మహిళలు

# బిఆర్ఎస్‌కు రాం రాం..కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సిద్దిపేట రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, దళిత సంఘం నాయకుడు కల్లాటి సంజీవ్ మంగళవారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి సమక్షంలో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సంజీవ్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే నంగునూర్ మండల పరిధిలోని సిద్దిపేటన్నపేట, ఖానాపూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాంరాం పలికి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చౌడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ తాజా మాజీ వార్డు సభ్యులు ఆ పార్టీకి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్, యాదగిరి, దుర్గాచారి, కనకయ్య, నరేష్, రాజు తదితరులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు.


బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న మంత్రి వివేక్


బోనాలను తీసుకెళుతున్న మహిళలు

## ఘనంగా బోనాల వేడుకలు

**ఝరాసంగం, జూలై 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వనంపల్లి, జీర్లపల్లి, కక్కరవాడ గ్రామాల్లో మంగళవారం బోనాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ దేవతల ఆలయాలకు(పోచమ్మ, ఉరడమ్మ, దుర్గమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ) రంగులు వేసి మామిడి, వేప తోరణాలతో అందంగా ముస్తాబు చేసి పూజలు నిర్వహించారు. మహిళలు ఇళ్ల నుంచి బోనాలను తలపై ఎత్తుకుని పురవీధులగుండా శివసత్తులు, యువత కేరింతల మధ్య ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వనంపల్లిలో ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని రక్షించుకుందాం

### -గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్


మాట్లాడుతున్న దశరథ్

**గుమ్మడిదల, జూలై 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్ అన్నారం వార్డును పర్యటించి శివాలయం రోడ్డుపక్కన మొక్కలునాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇళ్లముందు లేదా పంటచేలలో ఎక్కడ ఖాళీస్థలం దొరికితే అక్కడ మొక్కలునాటి పెంచాలని సూచించారు. చెట్ల పెంపకం ద్వారా కలిగే లాభాలను వివరించారు. మానవులకు, భూమిపై నివసించే ప్రతిజాతులకు కావలసింది ముఖ్యంగా బ్రతకడానికి ఆక్సి జన్ అవసరం. అది కేవలం చెట్ల నుండి వెలువడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఈవోలు ప్రభాకర్, సంగీత, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి : ఏవో

**నర్సాపూర్ జూలై 22, ప్రభాతవార్త:** భూమి ఉన్న ప్రతి రైతు రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని నర్సాపూర్ మండల వ్యవసాయాధికారిణి దీపిక తెలిపారు. మంగళవారం రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి దీపిక మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతుల పథకాల అమలులో కీలకమైనటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ముమ్మరంగా జరుగుతుందన్నారు. ఈ మేరకు భూమి ఉన్న ప్రతి రైతు ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలు వ్యవసాయ శాఖకు అందించాలన్నారు. ఈ మేరకు తమ వద్దనున్న పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబర్, ఆధార్ కార్డుకు అనుసంధానం చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబర్ తదితర వివరాలు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ వివరాలను వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులకు అందించినట్లయితే వారు 11 అంకెలతో కూడిన ఒక రైతు విశిష్ట సంఖ్యను అందజేయబడుతుందని తెలిపారు. ఈ మేరకు రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి వ్యవసాయ శాఖకు తమ భూమి వివరాలను అందజేయాలని అన్నారు. ఈ విశిష్ట సంఖ్య కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి రైతు సంక్షేమ పథకాలు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాలు అమలులో ఈ సంఖ్య తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా వచ్చి 20 ఓ విడత పీఎం కిసాన్ సమాన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ మేరకు నర్సాపూర్ మండల పరిధిలో మొత్తం రైతులు 18 934 రైతులకు గాను ఇప్పటివరకు 6925 మంది మాత్రమే రైతులు తమ విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు మిగతా రైతులు కూడా వెంటనే రైతు విశిష్ట సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి దీపిక అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతు నేస్తంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి దీపిక రైతులు తదితరులు

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**జహీరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్, కోహీర్, మొగుడంపల్లి, ఝరాసంగం, జహీరాబాద్ మండలాలకు చెందిన 20 మందికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందుకునేందుకు మంగళవారం ఆత్మ కమిటీ చైర్మన్ పి.రామలింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితులకు చెక్కులు అందచేశారు. మనియార్‌పల్లికి చెందిన గొల్ల జగ్గమ్మకు 40వేలు, నారాయణఖేడ్‌కు చెందిన గొట్టం నాగరాణికి 60వేలు, ధనసిరికి చెందిన గినియార్‌పల్లి మల్లప్పకు 41వేలు, హుగ్గెల్లికి చెందిన బేగరి నంద కిషోర్‌కు 60 వేలు, కోహీర్ సుల్తాన్‌వాడికి చెందిన కాలీ మున్నిసా బేగంకు 60 వేలు, కోహీర్ కత్తర్‌పట్టికి చెందిన పెదమ్ములుసు సుభాష్‌కు 32వేలు, ఝరాసంగంకు చెందిన చాకలి అనితకు 37,500, కల్‌బేముల్‌కు చెందిన విజయలక్ష్మికి 60వేలు, బర్దిపూర్‌కు చెందిన కోట నర్సింలుకు 52వేల 5వందలు, కల్లూరుకు చెందిన మూలగారి బాలయ్యకు 25 వేలు, కోహీర్ ఘాడికి చెందిన అనీస బేగంకు 37వేల 5వందలు, బర్దిపూర్‌కు చెందిన రవీందర్‌కు 38వేలు, పిచారాగడి తండాకు చెందిన చౌహన్ మారుతికి 27వేలు, చినిగేపల్లికి చెందిన మొహిద్దీన్ పటేల్‌కు 60 వేలు, కవేలికి చెందిన చాకలలి నాగమ్మకు 42వేల 5వందలు, ఎల్గోయికి చెందిన బోయిని వెంకటేశంకు 42వేల 5వందలు, ఇస్లాంపూర్‌కు చెందిన పట్లళ్ల నగేష్‌కు 55వేలు, రాఘవాపూర్‌కు చెందిన సిద్దంశెట్టి సంగమేశ్వర్‌కు 60వేలు, ఎన్దని ఖతూన్‌కు 45వేలు, ఎక్కెల్లి మణ్యమ్మకు 60వేల విలువ గల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, నాయకులు మక్సూద్ అహ్మద్, హుగ్గెల్లి రాములు పాల్గొనగా చెక్కులు అందుకున్న బాధ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంతరెడ్డికి, మాజీ మంత్రి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### వెల్టూరు గ్రామంలో...

**సదాశివపేట, జూలై 22(ప్రభాతవార్త):** మండలంలోని వెల్టూరు గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు వెల్టూరు గ్రామంలో లబ్ధిదారులు పెంటయ్య 43,500 ఈశ్వరయ్య 26,000 రూపాయల చెక్కును అందించడం జరిగిందన్నారు. చింత ప్రభాకర్ చేతులమీదుగా సీఎం ఆర్ అఫ్ చెక్కులు కోట్ల రూపాయల లో పంపిణీ చేయడం జరిగింది అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చింత ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ యాదమ్మ కృష్ణ, సత్యనారాయణ, పాండు, సురేష్ ,చోటు, దేవయ్య, సుందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### అల్లాదుర్గంలో...

**అల్లాదుర్గం, జూలై 22, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 16 మంది బాధ్యులకు మెరుగైన చికిత్స అందుకునేందుకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. చెక్కులు అందుకున్న బాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాకు, సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, బేదయ్య, సురేష్‌సేట్, జయపాల్, ప్రభు, విఠల్, శ్రీకాంత్, సురేష్, దుర్గయ్య పాల్గొన్నారు.

### పిల్లుట్ల గ్రామంలో...

**శివ్వంపేట, జూలై 22 (ప్రభాతవార్త) :** మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సోమన్నగారి పోచగౌడ్‌కు మంజూరైన రూ. 51 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బిఆర్ఎస్ నాయకులు చింత స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, మాజీ ఎంపీటీసీ గొల్ల నాగయ్య, నాయకులు గుర్రాల గణేష్, సండ్ర సతీష్, సండ్ర సుదర్శన్, బుర్ర పోచ గౌడ్, పిల్లి మధు, పిల్లి కృష్ణ, చింత మధు, కమ్మరి సురేష్, పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఏడిఎ

**నర్సాపూర్ జూలై 22, ప్రభాతవార్త:** ఎరువుల విత్తనాల విక్రయాల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ సంధ్యారాణి హెచ్చరించారు. మంగళవారం నర్సాపూర్ మండలంతోపాటు పట్టణంలోగల విత్తనాల ఎరువుల విక్రయ దుకాణాలను మండల వ్యవసాధికారిని దీపిక తో కలిసి ఏ డి ఏ సంచారాణి లు సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు దుకాణాలలోని రిజిస్టర్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ సంధ్యారాణి మాట్లాడుతూ విత్తన ఎరువుల విక్రయ డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖకు రిపోర్టులు అందజేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌కు రోజువారి అప్డేట్ చేయాలని ఆదేశించారు. అంతేగాక విత్తనాలను ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. విక్రయాలలో ప్రభుత్వం నిభందనలు పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఏ డి ఏ సంధ్యారాణి హెచ్చరించారు. ఈ సమయంలో ఏడిఏ సంధ్యారాణితోపాటు ఏవో దీపిక, ఏఈవో పాల్గొన్నారు.


ఎరువుల విక్రయ దుకాణాలను తనిఖీ చేస్తున్న సంధ్యారాణి

# 24న అమావాస్య అన్న ప్రసాద వితరణ

**నర్సాపూర్ జూలై 22, ప్రభాతవార్త:** ఈ నెల 24న నర్సాపూర్ బస్టాండ్ శ్రీప్రసన్నాంజనేయ స్వామి హనుమాన్ ఆలయంలో అమావాస్య అన్న ప్రసాద(అన్నదాన) వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కొన్ని సంవత్సరాల నుంచి పూజారి వేద పండితులు గౌడిచర్ల హరిప్రసాద్ శర్మ సూచనల మేరకు భక్తుల సహాయ సహకారాలతో ప్రతి నెల అమావాస్య అన్న ప్రసాద (అన్నదాన) వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం అందరికీ విధితమే. ఇందులో భాగంగా ఈనెల 24న అన్నప్రసాద వితరణ(అన్నదాన) కార్యక్రమం అన్నదాత పోలీస్ డిపార్ట్మెంట్ సంగారెడ్డి మంజీయానాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు అన్నప్రసాద వితరణ కార్యక్రమం రోజున వేదపండితులు ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్ఛరణ మధ్య శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం గణపతి పూజ, ప్రసన్నాంజనేయస్వామికి అభిషేకం పంచామృతాభిషేకంతోపాటు చందన లేపనం, పూజా కార్యక్రమాలు, భజన, నైవేద్య సమర్పణ, వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం మధ్యాహ్నం దాతలచే నిర్వహించ బడుతున్న అన్న ప్రసాధన వితరణ కార్యక్రమం(అన్నదాన) నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ మేరకు భక్తులు అమావాస్య అన్నప్రసాద వితరణ(అన్నదాన) కార్యక్రమానికి సకాలంలో విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని భగవంతుడు మనకు ప్రసాదించినటువంటి అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీ ప్రసన్నాంజనేయ కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ ధర్మకర్త కుమ్మరి సంజీవ్ అన్నారు.


ఆలయంలో కొలువైన ప్రసన్నాంజనేయస్వామి

## అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** పట్టణంలోని డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన కంప్యూటర్స్, గణితం సబ్జెక్టులు బోదించేందుకు అతిథి అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన వారినుంచి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తికలిగిన అర్హులైన అభ్యర్థులు ఎస్సి,ఎస్టి అయితే కనీసం 50శాతం మార్కులు, ఒసి, బిసిలు అయితే 55 శాతం మార్కులతో పిజి పూర్తి చేసి నెట్, సెట్, పిహెచ్‌డిలలో ఏదైనా ఒకటి అదనపు అర్హత కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 24వ తేదీన ఒరిజినల్ దృవీకరణ పత్రాలతో ఒక్క సెట్ జిరాక్స్ కాపీలను సాయంత్రం నాలుగు గంటల లోపు కళాశాలలో అందజేయాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి ఇంటర్వ్యూకు నిర్వహించి ఎంపిక చేసుకుంటామన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి కుట్టుమిషన్ అందజేత

**చేర్యాల, జూలై 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరన్నపేట గ్రామానికి చెందిన బొందుగుల చంద్రశేఖర్ కుటుంబానికి ఎన్నారై సంస్థకానా చేదోడుగా నిలిచింది. ఇటీవల వృత్తిలో భాగంగా చంద్రశేఖర్ తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో తీవ్రగాయాలు కావడంతో చికిత్స అనంతరం ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. దీంతో కుటుంబ పోషణ భారం కావడంతో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్‌గౌడ్, జనగామ జిల్లా కెజికెఎస్ కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులకు తెలపడంతో మంగళవారం చంద్రశేఖర్‌ను పరామర్శించి రూ. 20 వేల విలవ గల కుట్టుమీషన్‌ను కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, తాళ్లపల్లి రాజు, కెజికెఎస్ చేర్యాల పట్టణ కార్యదర్శి పచ్చిమడ్ల రాములు, ఉపాధ్యక్షుడు నేరేళ్ల నరేష్, ఎలికట్టె రాము, బూడిద చెందు, నగేష్, నర్సింహులు, రాజు, శ్రీనివాస్, ఆరేళ్ల అంజయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రతి రైతు గుర్తింపు కార్డును నమోదు చేసుకోవాలి

**కొండపాక, జూలై 22, ప్రభాతవార్త :** రైతు గుర్తింపు కార్డును నమోదు చేసుకోవాలని ఎఈఓ రమ్యశ్రీ అన్నారు. గుర్తింపు కార్డును రైతులు నమోదు చేసుకోకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయ రంగానికి సంబంధించిన ఎలాంటి పథకాలకు అర్హులుకారని తెలిపారు. భవిష్యత్‌లో రైతు గుర్తింపు కార్డును నమోదు చేసుకోని రైతలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తించవన్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు మెదినిపూర్ రైతు వేదికకు వచ్చి గుర్తింపు కార్డును నమోదు చేయించుకొవాలని అమె కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మర్కుక్, జూలై 22 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కల రాజు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.18వేల చెక్కు మంజూరు కాగా అట్టి చెక్కును మంగళవారం మర్కుక్ మండల తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా పాండుగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని, నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

**గజ్వేల్ టౌన్, జూలై 22 (ప్రభాతవార్త):** పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, నాచారం ఆలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర, అన్నదానాలు చేయడం జరుగుతుందన్నారు. జయప్రకాష్ గార్గ్ మాట్లాడుతూ హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ చేయడంసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, దీపక్‌కుమార్‌గార్గ్, నోముల మహేందర్, గందె సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్


మాట్లాడుతున్నన శ్రీనివాస్

**కొమురవెల్లి, జూలై 22, ప్రభాతవార్త :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలమేరకు మంగళవారం మండల పరిధిలోని గురువన్నపేట, తపాస్‌పల్లి, రసులాబాద్ గ్రామాల్లో నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఎవరికి అనుకూలంగా వచ్చిన పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

### జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

**మిరుదొడ్డి, జూలై 22, ప్రభాతవార్త :** రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో ఎంపిటిసిలు, జడ్పీటిసి, సర్పంచ్‌లను గెలిపించుకొని బిజెపి సత్తా చాటుదామని జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు జిగిరి అమర్ అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 11 ఏళ్ల మోడీ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో పాటు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కారు పాలన వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టాలన్నారు.రాబోయే రోజుల్లో బిజెపికే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లన్నగారి బిక్షపతి, దేవరాజు,తోకల శ్రీనివాస్‌రెడ్డి, కమ్మరి స్వామి, కడారి యాదగిరి, సూకూరు లింగం, సత్యలక్ష్మి, రాజు, సుదానందరెడ్డి, సత్యలక్ష్మి, రాజు, సుదానందరెడ్డి, కరుణాకర్, చంద్రకుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బైరి శంకర్ ముదిరాజ్

## చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**హుస్నాబాద్ రూరల్, జూలై 22, ప్రభాతవార్త :** తాటిచెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు కథనం ప్రకారం.. పందిల్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు గోధగాని శ్రీనివాస్ తాటి కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తారని అన్నారు. రోజు మాదిరిగానే సోమవారం కల్లు తీసేందుకు చెట్టు ఎక్కిన శ్రీనివాస్ మోకు జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన డాక్టర్లు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు సిఫారసు చేశారు. కాగా తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ పేద కుటుంబానికి చెందినవాడని, ఇద్దరు కూతుళ్లతో పాటు ఒక కుమారుడు ఉన్నారని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని మెరుగైనచికిత్స తో పాటు ఆర్థిక సహాయం అందించాలని గ్రామ మాజీసర్పంచ్ తోడేటి రమేష్ కోరారు.

## గుంజోటిలో ఘనంగా పోచమ్మతల్లికి బోనాలు



పోచమ్మతల్లికి బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

**న్యాల్‌కల్, జూలై 22, ప్రభాతవార్త:**
ఆశాఢమాసాన్ని పురస్కరించుకుని మండలపరిధిలోని గుంజోటిగ్రామంలో మంగళవారం పోచమ్మతల్లికి బోనాలకార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. బోనాలను పురస్కరించుకుని గ్రామంలోని గ్రామదేవతల ఆలయాలకు రంగులువేసి మామిడితోరణాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికిచెందిన మహిళలు తమ ఇళ్లనుంచి తలపైబోనాలతో గ్రామకూడలికిచేరుకుని సామూహికంగా డప్పుచప్పుళ్లు, యువకుల కేరింతలమధ్య గ్రామంలోని పురవీధులగుండా బోనాలను ఊరేగిస్తూ పోచమ్మ ఆలయానికి చేరుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## వసతి గృహంలో వైద్య శిబిరం



బాలికల వసతిగృహంలో వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జూలై 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మోర్గి గ్రామంలోని మోడల్ వసతి గృహంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో విద్యను అందుకున్న 11 మంది విద్యార్థినులు ఫుడ్ ఫాయిజన్‌తో అస్వస్థతకు గురై నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న విషయం పాఠకులకు విదితమే. ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, ఇంచార్జి తహసీల్దార్ శివకృష్ణలు వసతిగృహాన్ని సందర్శించారు. వసతి గృహంలోని విద్యార్థినుల ఆరోగ్యపరిస్థితిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ వసతిగృహాల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. వసతిగృహంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థినులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ ఇన్స్‌పెక్టర్ మహేష్, ఎంఈఓ మన్మధ కిషోర్, సెక్టర్ అధికారి సుప్రియ, డాక్టర్ జువేరియాబేగం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి సబ్‌ప్లాన్‌తో పల్లెల్లో అభివృద్ధి
**–ఆత్మకమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు**



సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న దృశ్యం

**చౌటకూరు, జూలై 22, ప్రభాతవార్త:**
ఎస్సి సబ్‌ప్లాన్ నిధులతో గ్రామాలు అభివృద్ధిబాటలో శరవేగంగా దూసుకుపోతున్నాయని ఆత్మకమిటీ చైర్మన్ తిమ్మారెడ్డిగారి మల్లారెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్‌లు అన్నారు. మండలంలోని చక్రియాల్ గ్రామంలో 10లక్షల రూపాయలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనుల నిర్మాణానికి మల్లారెడ్డి, దశరథ్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ సహకారంతో మండలం అభివృద్ధి బాటలో పయనిస్తోందని ఆనందం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన తుంగె మల్లేశ్వరీ భర్త మల్లేశంకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో పిఆర్ ఎఈఈ శశికుమార్, కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు చిన్నరోళ్లపాటి రాజశేఖర్, నాయకులు ఆర్.పండరి, టిజపండరి, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింలు, నీరుడి లక్ష్మీనారాయణముదిరాజ్, బండని ఎల్లయ్య, అశోక్, పెంటయ్య, సత్యనారాయణ, ఆనందం, డీలర్ దేవదాస్, నగేష్, కాడయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ ఏర్పాటుపై దుకాణదారుల సర్వసభ్య సమావేశం



సమావేశమైన దుకాణదారులు

**సదాశివపేట, జూలై 22, ప్రభాతవార్త:**
వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందుబాటు ధరలలో అందించాలని ఎలక్ట్రికల్ పెయింట్స్ అండ్ హార్డ్వేర్ షాప్ యజమానులు అన్నారు. సోమవారం సదాశివపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో సుమారు 50కిపైగా దుకాణయజమానులు సమావేశమైనారు. వారు మాట్లాడుతూ మనం అమ్మేవస్తువులపై కొంతలాభం చూచుకొనే అమ్మాలి. కాని మనలోమనమే పోటీపడి వినియోగదారులను ఆకట్టుకోవడానికి మార్జిన్ మనీ కంటే కూడా తక్కువకు అమ్ముతున్నామని అన్నారు. వివిధ రకాల వ్యాపారస్థులు యూనియన్లుగా ఏర్పడి సమస్యలు పరిష్కరించుకుంటారని, మనము కూడా ఒక యూనియన్ ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు. కొద్దిరోజులలో మళ్లీ సమావేశం ఏర్పాటు చేసుకొని యూనియన్ ఏర్పాటు చేసుకుందామని సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. ఈసమావేశంలో సంతోష్‌కుమార్, గురువప్ప రమేష్, శ్రీనివాస్, శుక్లాల్, రమేష్, అబ్దుల్ రహీం మహమ్మద్ అక్బర్, మహమ్మద్ పర్వేస్, అచ్యుత్ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

**కొల్చారం, జూలై 20, ప్రభాతవార్త:**
నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో పైతర గ్రామానికి చెందిన కొండ మొగుళ్ళమ్మ సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అరవైవేల రూపాయలు పైతర గ్రామానికి చెందిన ఆకుల సుమిత్ర పద్నాలుగువేల ఐదువందల రూపాయల చెక్కును పైతర గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో అందజేయడం జరిగింది.

# శ్రీనివాస్‌నగర్ కాలనీని పరిశీలించిన కార్పొరేటర్



శ్రీనివాస్‌నగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూలై 22, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ ఇంజనీరింగ్‌విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ 10వ బ్లాక్‌లో ఇటీవల వేసిన డ్రైనేజి పైప్‌లైన్ పనులు పూర్తి అయ్యాయని, ఇంటర్నల్ లైన్ సైతం అటుగా ఉన్న నివాసులకు కలపడం జరిగిందన్నారు. రానున్నశ్రావణమాసంలో బోనాల లోపు రోడ్డుపని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ నరేందర్, ఎఈ ఫైజాన్, జలమండలి డిజిఎం శివకృష్ణ, మేనేజర్ లోకేష్, నాయకులు సిఎం మల్లేష్, చాకలి నరసింహ, వడ్డెర లింగయ్య పాల్గొన్నారు.

**గుమ్మడిదల మున్సిపాలిటీ కురుమసంఘం కమిటీ ఎన్నిక...**

**గుమ్మడిదల, జూలై 22, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీపరిధిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర షెపర్డ్ ఇండియా అధ్యక్షులు బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ కురుమసంఘం కమిటీ సమావేశం ఏర్పాటుచేసి, ఏకగ్రీవంగా నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి కురుమసంఘం నాయకులను ఎన్నుకోవడంజరిగిందని పుష్పనాగేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని అభినందిస్తూ మాట్లాడారు. కమిటీని ఎన్నుకోవడము ముఖ్యం కాదు దాని ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని కలిసికట్టుగా ముందుకుసాగాలని కోరారు. సభ్యులందరూ ఒకేతాటిపైవచ్చి తమ అభివృద్ధికోసం పాటుపడాలని సూచించారు. ఎన్నికైనవారు మండలకమిటీ అధ్యక్షులుగా గుండా నర్సింహ, ఉపాధ్యక్షులుగా ఏర్పుల మల్లేష్, కుంటి ఐలయ్య, కార్యదర్శి సపతి భాస్కర్, సహాయ కార్యదర్శిగా సంఘం మల్లేష్, కోశాధికారిగా కల్పగురి బీరప్ప, సలహాదారి ఏర్పుల పోచయ్య, కార్యనిర్వాహక సభ్యులు వడ్డేపల్లి మల్లేశం, ర్యాకల కుమార్, మాగుళ్ల బీరప్ప, బొంతపల్లి సత్యనారాయణ, బండ శ్రీనివాస్‌లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. వారితో జోగిపేట మాజీచైర్మన్ జి.మల్లయ్య, ఉమ్మడిజిల్లా గొర్రెకాపరుల సంఘం డైరెక్టర్ అంబరి ఈశ్వరయ్య, జిల్లా నాయకులు మోటే రాములు, కురుమసంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన రహదార్లు మరమ్మతులు చేయాలి



ఎంపిడిఓకు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

**కొండాపూర్, జూలై 22, ప్రభాతవార్త:**
మండలంలోని అధ్వాన్నంగా మారిన రహదార్లు వెంటనే మరమ్మతులు చేయాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం కార్యవర్గ సభ్యుడు సిహెచ్ దశరథ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రామస్వామి, రామచందర్‌లు మండల అభివృద్ధి అధికారి ఎం.సత్తయ్యకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలో మరేపల్లి నుండి సదాశివపేట రహదారి, మహమ్మద్‌పురం శివారులో పార్వతీపరమేశ్వర దేవాలయము నుండి గొల్లపల్లి గ్రామం వరకు రెండు ప్రధాన రహదాహరులు గత కొన్నిసంవత్సరాల నుండి పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడి, ఇరుగ్రామాల రైతులు రాకపోకలకు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న ద్విచక్రవాహనదారులు చాలామంది క్రిందపడి కాలు, చేతులు విరిగిపోయి ఆస్పత్రుల పాలవుతునారన్నారు. వెంటనే రహదారులు పరిశీలించి రోడ్ల సంబంధిత అధికారులకు అదేశాలు ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన రోడ్లు మరమ్మతులు చేయించి రైతులకు, గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు.

## కెజిబివిలో పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానం

**నాగల్‌గిద్ద, జూలై 22, ప్రభాతవార్త:**
నాగల్‌గిద్ద మండలానికిసంబంధించి నియోజకవర్గకేంద్రమైన నారాయణఖేడ్‌లో కొనసాగుతున్న కస్తూర్బాగాంధీ బాలికలవిద్యాలయ వసతిగృహంలో వంటచేసేందుకు, స్వీపర్‌ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. వంటచేసేందుకు మహిళ 10వ తరగతి, స్వీపరు పోస్టుకు మహిళ 7వ తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు అర్హులైన మహిళలు దరఖాస్తులుచేసుకోవాలని కృష్ణవేణి సూచించారు.

## వరినాటు పొలాలు సందర్శించిన వ్యవసాయాధికారులు

**కొల్చారం, జూలై 22, ప్రభాతవార్త:**
కొల్చారంమండలం రంగంపేటలో వ్యవసాయ అధికారి శ్వేతా, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్‌గౌడ్ క్షేత్రస్థాయిలో వరినాటు పొలాలను సందర్శించారు. గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ముందుగా పోసుకున్న నార్లు నాట్లువేయడం జరుగుతుంది. ఆలస్యంగా అంటే 30 రోజులు దాటిన వరినారులు, ఎవరైతే రైతులు నాటు వేస్తున్నారో నారు ముదిరిన కొద్ది పిలకలు పెట్టే సామర్థ్యం తగ్గుతుందన్నారు. రైతు సోదరులు ముదురునారు వేసేటప్పుడు ఎక్కువగా నాటడం దగ్గర నాటడం వంటి చర్యలు తీసుకోవాలని అలాగే ప్రతి రెండు మీటర్లకు 20సెంటీమీటర్లు పాదులు తీసుకోవడం వలన పంట పక్వదశలో సుడి దోమ ఉధృతి నుండి కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు.

## అవసరం మేరకే యూరియా వాడాలి
**–మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**

**గుమ్మడిదల, జూలై 22, ప్రభాతవార్త:**
ప్రస్తుతం మండలంలో వరి, మక్కలు, పత్తి, కంది ఇతర కూరగాయలు మొత్తం సుమారు 9500ఎకరాలలో ప్రస్తుత వానాకాలంలో రైతులు సాగు చేసే అవకాశం ఉన్నందున రైతుల మేలుకోసం మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పండించేపంటలపై ఎరువులు అవసరానికి మించి వాడటంవలన భూసారం దెబ్బతినడంతోపాటు చీడపీడలు ఆశించే అవకాశాలువున్నాయి. అందువల్ల ఎరువులు ముఖ్యంగాయూరియా వాడకం గణనీయంగా తగ్గించాలి అని అన్నారు. యూరియాకు బదులుగా నానో యూరియా నానో డిఏపి వాడకం వైపు దృష్టిపెట్టాలని రైతులకు సూచించారు. ఎకరానికి నానోద్రవం1/2లీటరు సరిపోతుందని తెలిపారు. ప్రస్తుతం మండలవ్యాప్తంగా ఎటువంటి విత్తనాలు ఎరువుల కొరతలేదని అన్నారు. రైతులకు నానోయూరియా, డిఏపియూరియా గురించి అవగాహన కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం



రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూలై 22, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని రోడ్డునిర్మాణానికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్లోసం హైట్స్ ఆపార్ట్‌మెంట్స్ నుంచి రింగు రోడ్డు వరకు 2కోట్ల రూపాయలతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజాకార్యక్రమాలు నిర్వహించి పనులనిర్మాణానికి శ్రీకారంచుట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, నాయకులు సోమిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజాపోరాట యోధుడు అచ్యుతానందన్



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

**సదాశివపేట, జూలై 22, ప్రభాతవార్త:**
కేరళరాష్ట్ర మాజీముఖ్యమంత్రి, పీడితప్రజల పోరాటయోధుడు అచ్యుతానందన్ మృతి కార్మిక కష్టజీవులకు తీరనిలోటని, నిబద్ధత క్రమశిక్షణ కలిగిన మహోన్నత వ్యక్తి అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ అన్నారు.స్థానిక సదాశివపేట సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గొప్ప సేవలందించారన్నారు.క్రమశిక్షణ కల్గిన ఆదర్శవంతమైన కమ్యూనిస్ట్ నేత అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని ఆకాక్షించారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ కల్గిన జీవితాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మతోన్మాద శక్తులను ఓడించి వామపక్ష ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను ముందుకు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ సిపిఎం నాయకులు భూషణం, రమేష్‌గౌడ్, ఆంజనేయులు శివకుమార్, ఖయ్యూం, హరికృష్ణ, మల్లేశం, రాములు, దుర్గయ్య, గోపాల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్‌కల్ ఎంపిఓగా వెంకటేశ్వర్‌రెడ్డి

**పుల్‌కల్, జూలై 22, ప్రభాతవార్త:**
మండల పంచాయతీ అధికారిగా (ఎంపిఓ) ఎ.వెంకటేశ్వర్‌రెడ్డిని నియమిస్తూ జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య ఉత్తర్వులు జారీచేశారు. 2024లోజరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డిని మండలం నుంచి నల్గొండ జిల్లాకు బదిలీపై పంపారు. ఏడాదిన్నర కాలంపాటు అక్కడే విధులు నిర్వహించిన వెంకటేశ్వర్‌రెడ్డిని సాధారణ బదిలీల్లో భాగంగా వెంకటేశ్వర్‌రెడ్డిని పుల్‌కల్‌కు బదిలీచేయగా మండలంలో ఎంపిఓగా సేవలందిస్తున్న బి.శ్రీకాంత్‌ను కల్హేర్ మండలానికి బదిలీచేశారు. బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వందశాతం ఆస్తి పన్నులు వసూలు అయ్యేలా తనవంతు కృషిచేస్తానని, పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు సమీక్షాసమావేశాలు నిర్వహిస్తూ గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆధునికయుగంలో అన్నారం గ్రంథాలయం భేష్



అన్నారం గ్రంథాలయంలో చదువుకుంటున్న గ్రామ యువతులు, యువకులు

**గుమ్మడిదల, జూలై 22, ప్రభాతవార్త:**
ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్, ఆధునికమాధ్యమాలకు అలవాటుపడిన యువతకు గ్రంథాలయం అంటేనే ప్రస్తుతకాలంలో తెలియని ఒకసంస్థ. ఇలాంటి ఈతరుణంలో కూడా అన్నారం వార్డులో బ్రహ్మాండంగా గ్రంథాలయం నడుపుతున్న విధానం ఆధునికయుగంలో భేష్ అనక తప్పదు. గతపాలకులు మాజీసర్పంచ్ తిరుమల వాసు ఆధ్వర్యంలో ప్రారంభించబడి అన్నారం వార్డులో గ్రంథాలయం విజయవంతంగా నడపబడుతున్న గ్రంథాలయం పలువురి మన్ననలను పొందుతుంది. ప్రస్తుతం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నడవబడుతున్న ఈ గ్రంథాలయంలో రోజుకు సుమారు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు తిరిగి సాయంత్రం 4గంటల నుంచి 7గంటల వరకు తెరచి ఉంచబడును. ఈ గ్రంథాలయంలో రోజుకు సుమారు30మంది వరకు విద్యార్థులు, యువకులు, గ్రామపెద్దలు, గ్రంథాలయాన్ని సందర్శించి తమకు నచ్చిన బుక్కులను తీసుకొని చదువుకోవడం జరుగుతుందని గ్రంథాలయ నిర్వాహకురాలు కల్పన తెలిపారు. సుమారు 600వరకు వివిధరకాల పాఠ్యపుస్తకాలు, నవలలు, చరిత్రకలిగిన పుస్తకాలు, ఐఐటి పుస్తకాలు, ఇంటర్మీడియట్ మొదలుకొని ఎంబిఎ, పిజి వరకు వివిధ భాషలలో ఇక్కడ లభిస్తాయని అన్నారు. పలువురు గ్రామస్థులు తెరచి ఉన్న గ్రంథాలయం చూసి అభినందిస్తున్నారు. ఆధునికయుగంలో కూడా గ్రంథాలయం ఉంది అనేది అందులో చదువుకునే పాఠకులకు ఎంతముఖ్యమో అర్థమవుతుంది. ఇకనైనా ఆధునిక మాధ్యమాలను వదిలి చరిత్ర కలిగిన పుస్తకాలను, కవులు రాసిన నవలలను చదవాలని పలువురు ఆశిస్తున్నారు. ఇలాంటి గ్రంథాలయాలను ఆధునికయుగంలో కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## జోగిపేటలో ఘనంగా బోనాలపండుగ



ఇందిరానగర్‌లో బోనాలు ఊరేగిస్తున్న దృశ్యం

**జోగిపేట, జూలై 22, ప్రభాతవార్త:**
ఆశాఢమాసం చివరిమంగళవారం సందర్భంగా జోగిపేటలోని ఇందిరానగర్, బృందావన్‌కాలనీల్లో బోనాలపండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలకుచెందినమహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరానగర్‌కాలనీవాసులు మాజీ కౌన్సిలర్లు రంగ సురేష్‌గుప్త, చిట్టిబాబు, పట్లోల్ల ప్రవీన్‌లను సన్మానించారు. అనంతరం బోనాలను ఊరేగించారు. డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో కొనసాగిన బోనాల ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. ఈ ఊరేగింపులో కాలనీకిచెందిన మహిళలు, నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఇందిరానగర్‌కాలనీ అధ్యక్షులు చౌదరిపేట ప్రభాకర్, సీనియర్ యూత్‌కాంగ్రెస్ నాయకులు కొశికె రాజశేఖర్, దాకూరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మన్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. కాగా బృందావన్ కాలనీలో కాలనీ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్ ఆధ్వర్యంలో బోనాలపండగను ఘనంగా నిర్వహించారు. ఇందులో కాలనీపెద్దలు, మహిళలు పాల్గొన్నారు. పట్టణంలోని 11వ వార్డులో మహంకాళీమాత విగ్రహం ఊరేగింపును కాలనీకిచెందిన యువకులు, పెద్దలు ఘనంగా నిర్వహించారు.

## పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత
**–అందోలు–జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఎ.రవీందర్**



వేస్టేజితో కంపోస్టు తయారీని విద్యార్థులకు వివరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎ.రవీందర్

**జోగిపేట, జూలై 22, ప్రభాతవార్త:**
విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అందోలు–జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఎ.రవీందర్ అన్నారు. మంగళవారం అందోలులోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వ్యర్థాలతో కంపోస్ట్‌ను ఏవిధంగా తయారు చేయవచ్చే ప్రదర్శనాపద్ధతిలో వివరించారు. ఈసందర్భంగా కంపోస్ట్ పిట్‌ను ఎలా తవ్వాలి, అందులో కంపోస్ట్ ఎలాతయారుచేయాలో వివరించారు. అలాగే వేస్టేజ్‌మేనేజ్‌మెంట్, తడి–పొడిచెత్తలను ఎలా ఉపయోగించాలనే అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియచేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవనశైలి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ వినయ్, పాఠశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి!



బంద్‌కు సహకరించాలని ప్రైవేటు కళాశాల యాజమాన్యాన్ని కోరుతున్న పిడిఎస్‌యు నాయకులు

**జోగిపేట, జూలై 22, ప్రభాతవార్త:**
కళాశాలలు, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ కోరారు. మంగళవారం ఈ మేరకు జోగిపేటలోని పలు ప్రైవేటు కళాశాలు, పాఠశాలకు వారు విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డిఇవో పోస్టులను భర్తీచేయాలని డిమాండ్‌చేశారు. గురుకులాల్లో తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని, విద్యార్థులకు ఆర్టీసిబస్సుల్లో ఉచితప్రయాణాన్ని కల్పించాలనికోరారు. వీటితోపాటుగా పలుడిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన వెంబడి పిడిఎస్‌యు నాయకులు ఇస్మాయిల్, మహేష్, నయాబ్ ఆలి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోలో ప్రగతిచక్రం పురస్కారాలు



ప్రగతిచక్రం పురస్కారాలు అందచేస్తున్న ఎంవిఐ, డిఎం

**జహీరాబాద్, జూలై 22, ప్రభాతవార్త:**
పట్టణంలోని ఆర్టీడి డిపోలో మంగళవారం ఆర్టీసి కార్మికులకు ప్రగతి చక్రం పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ఎంవిఐ వెంకటయ్య ముఖ్య అతిథిగాహాజరై ఆర్టీసిమేనేజర్ టి.స్వామితోకలిసి కార్మికులకు అవార్డులు అందచేసి అభినందించారు. విధినిర్వహణలో ఉత్తమప్రతిభ కనబర్చిన కార్మికులకు ప్రశంసాపత్రాలతోపాటు నగదు అవార్డులను అందచేశారు. ఉత్తమప్రతిభ చాటినవారికి మొదటిబహుమతిగా 8వందలు, రెండవబహుమతిగా 6వందలు, మూడవబహుమతిగా 4వందల రూపాయలను అవార్డుగా అందచేశారు. కార్యక్రమంలో డిపోమేనేజర్ టి.స్వామి, అసిస్టెంట్‌మేనేజర్ ప్రవీణ్‌కుమార్, గ్యారేజ్ఇంచార్జి తిరుమలేష్, డిపో సూపర్‌వైజర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**మునిపల్లి, జూలై 22, ప్రభాతవార్త:**
నిరుపేదలకువరం సిఎంఆర్‌ఎఫ్ అని మార్కెట్‌కమిటీచైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. మునిపల్లిమండలం ఇబ్రహీంపూర్‌కుచెందిన మున్నూరు దీపక్ బైక్‌పైనుంచి పడి బలమైన గాయాలకుగురికావడంతో ఆసుపత్రిలో చికిత్సపొంది డిశ్చార్జ్ అయ్యాడు. సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తుచేసుకోగా అతనికి 60వేలరూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకుమంగళవారం సిఎంఆర్‌ఎఫ్ చెక్కును దీపక్ తండ్రి అంజయ్యకు మార్కెట్‌కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినందన్‌రావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సతీష్‌కుమార్, మాజీఎంపిపి రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి పాండు, సంగమేశ్వర్, నరేందర్‌గౌడ్, శేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.